తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
25 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

## నవంబర్ 25 న మహిళా సంఘాలకు
# వడ్డీ లేని రుణాల పంపిణీ



3లో



## మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :**
హైదరాబాద్ - సిద్దిపేట రాజీవ్ రహదారి పై ఒక మహిళకు ఆక్సిడెంట్ జరగగా... సోమవారం పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముగించుకొని తిరిగి అటుగా వెళ్తున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చూసి వెంటనే కాన్వాయి ఆపి, సహాయక చర్యలు చేపట్టారు. అంబులెన్సు వచ్చే వరకు ఉండి, అంబులెన్సు లో ఎక్కించారు. వెంటనే మెరుగు అయిన వైద్యం అందించాలని, స్థానిక పోలీసులను ఆదేశించారు.

## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందుబాటు కోసమే : బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**నస్రుల్లాబాద్ (జనంసాక్షి):**
నూతనంగా ఏర్పాటైన మండలంలో గల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చి అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం రూ. 1.43 కోట్లతో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ సురేశ్ షెట్కార్, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్సీలో అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సేవలు, సాధారణ చికిత్సలు, ప్రయోగశాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజారోగ్య రంగం బలోపేతం దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా స్థానికులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని చెప్పారు. అనంతరం మహిళలకు ఇంది



రమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహశీల్దార్ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు...**

**కరీంనగర్, నవంబర్ 24 (జనంసాక్షి) :**
ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 17(బాల బాలికల) బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు



చెందిన 10వ తరగతి విద్యార్థి సి.హెచ్.హేమంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అండర్ 17(బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో హేమంత్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### మానేరు వాగు చెక్ డ్యామ్ ఘటనపై
# సమగ్ర విచారణ

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్
- హైదరాబాద్ ఫోరెన్సిక్ నిపుణుల బృందంతో ఆధారాల సేకరణ
- సహజంగా జరిగిందా లేక విధ్వంసమా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 24 (జనంసాక్షి):**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్, జమ్మికుంట పట్టణ పరిధిలోని తనుగుల గ్రామ శివారులో మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ దెబ్బతిన్న ఘటనపై జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సీరియస్ గా స్పందించింది. సోమవారం రోజు



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సంయుక్తంగా

మిగతా 2లో



# ఉచిత వైద్య శిబిరం

**ముస్తాబాద్ నవంబర్ 24 (జనంసాక్షి)**
ఓమౌజయ శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య మహ ప్రేమవతార ములాధిపర స్వయంభూ ఆది పరబ్రహ్మ జై మహావిభో శ్రీ వారి దివ్య ఆశీస్సులతో సోమవారం రామలక్ష్మి పల్లె గ్రామపంచాయితీ. మాజీసర్పంచు రవీందర్ . సెక్రటరీ రత్న కుమారి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం నుండి 2 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు హైదరాబాద్ నుండి వచ్చిన డా. లక్ష్మీకాంతం వైద్య పరీక్షలు నిర్వహించినారు ఉచితంగా మందులు పంపిణీ చేసినారు ఓమౌజయా ప్రజ్ఞాన క్షేత్రం నుండి పరార్తోమౌజయులు సిద్ద భక్తోమౌజయులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా చేసి చూపిస్తా



**చొప్పదండి, నవంబర్ 24 (జనం సాక్షి ):**
చొప్పదండి నియోజకవర్గం ను ఎడ్యుకేషనల్ హబ్ గా చేసి చూపిస్తారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.చొప్పదండి మండలం రుక్మాపూర్ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అశ్విని తానాజీ వాకడే తో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి వెదురుగట్ట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ ఎంపీపీ శరత్ రావు

**ముస్తాబాద్ నవంబర్ 24 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం ఆవునూర్ బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పద్మ రెడ్డి తండ్రి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నాల మల్లారెడ్డి 9 రోజుల క్రితం చనిపోయిందున్న వారి కుటుంబం ను పరామర్శించిన ముస్తాబాద్ మాజీ ఎంపీపీ శరత్ రావు . ఈ కార్యక్రమం లో ఆవునూర్ గ్రామ పార్టీ నాయకులు పాలొగొన్నారు.



## ఓబులాపూర్, ఓబులాపూర్ తాండలకు ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం

**మల్లాపూర్ నవంబర్ 24 (జనంసాక్షి)**
మండలం లోని దామరాజు పల్లి ఎంపీటీసీ పరిధిలో ఉన్న ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండ పంచాయతీలకు ప్రత్యేక ఎంపీటీసీ కేటాయించాలని కోరుతూ సోమవారంరోజు న్యాయవాది ఎర్ర రమేష్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం దామరాజు పల్లి ఎంపీటీసీ పరిధిలో దామరాజు పల్లి, సంగెం శ్రీరాంపూర్, ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండ పంచాయతీలు ఉన్నాయి. నాలుగు గ్రామాలకు ఏకైక ఎంపీటీసీ ఉండటం వల్ల పరిపాలన, అభివృద్ధి, గ్రామ సమస్యలు పరిష్కారానికి సంబంధించిన అంశాల్లో ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండ గ్రామాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో రెండు పంచాయతీల ప్రత్యేక అభివృద్ధి దృష్ట్యా, వీటికి స్వతంత్ర ఎంపీటీసీ ఏర్పాటు అత్యవసరమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో, న్యాయవాది ఎర్ర రమేష్ మరియు గ్రామ నాయకుడు ఈరాదు మహేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సంతకాలను సేకరించి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. సమస్యను వివరంగా వినిన కలెక్టర్ దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల ప్రత్యేక అభ్యర్థనగా ఈ ప్రతిపాదనపై తక్షణ చర్యలు తీసుకుని, ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండకు ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కరాటే లో కంఫర్ట్ విద్యార్థుల ప్రతిభ




**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమానపూర్ మండల కేంద్రానికి చెందిన కంఫర్ట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి కరాటే పాటిల్లో అద్వితీయ ప్రతిభకనబర్చారు. ఈ పోటీల్లో 16 మంది విద్యార్థులు పాల్గొనగ 16 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు. వీరిలో ఎం. సాద్విక (5వతరగతి) గోల్డ్మెడల్, ఎన్. శివమనిష్ (5వ) , అదిబా తబస్సుమ్ (4వ) , బి.శివ మనీష్(5వ), ఎస్. హర్షిత్ (6వ) సిల్వర్ మెడల్, ఎ.శివకుమారస్వామి) , కె. అనుదీప్ (6వ) , ఇఃకామహీన్ (5వ) , కె. రోహిత్ (6వ) , యు ఆశ్రిత్రుద్ర (3వ ) , జి. రితిక (శ్రీ (2వ) , బి అశ్విత్ (6వ) బ్రాంజ్ మెడల్, ఎ.శ్రీకాంత్ (5వ) , బి. నిత్యశ్రీ (5వ) , టి. అద్విత్ (5వ) , టి. శివన్షిత (3వ) పతకాలను సాధించిన వారికి ప్రముఖ కరాటే గ్రాండ్ మాస్టర్ కర్ర వెంకటేష్ మరియు టోర్నీ చైర్మెన్ బండారి సంతోష్ గార్లు అందజేశారు, విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్నకొండ వినయ్ కుమార్, సౌమ్య అభినందనలు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు నామపూర్ విద్యార్థి ఎంపిక

**ముస్తాబాద్ నవంబర్ 24**



**(జనంసాక్షి):** వెల్లుల్ల గ్రామం, జగిత్యాల జిల్లాలో జరిగిన ఉమ్మడి 4 జిల్లాలు, జిల్లా అండర్ 17 ఖో ఖో టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 23 నుండి 25, వరకు జరిగే 69 వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామపూర్, ముస్తాబాద్ మండలం కు చెందిన జి.చరణ్ ఎంపిక అయినట్టు పీడీ కుంట శ్రీనివాస్ తెలిపారు, ఇట్టి ఖో ఖో పోటీలు పంతంగి, యాదాద్రి భువనగిరి జిల్లా లో జరుగుతాయి.రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థి జి.చరణ్ ను వ్యాయమ ఉపాధ్యాయులు కుంట శ్రీనివాస్ పాఠశాల ప్రధానో పాధ్యాలు సుధాకర్ ఉపాధ్యాయ బృందం , గ్రామ ప్రముఖులు, యువత అభినందించారు.

## మానేరు వాగు చెక్ డ్యామ్ ఘటనపై సమగ్ర విచారణ

ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నవంబర్ 21వ తేదీ రాత్రి సమయంలో ఈ చెక్ డ్యామ్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన నీటి ప్రవాహానికి సహజంగా జరిగిందా? లేక ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా విధ్వంసానికి పాల్పడ్డారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**శాస్త్రీయ విచారణ, క్లూస్ టీం పరిశీలన**

ఘటనా స్థల పరిశీలనలో భాగంగా అధికారులతో పాటు హైదరాబాద్ నుండి వచ్చిన ఫోరెన్సిక్ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్ రాజ్ నేతృత్వంలోని బృందం, కరీంనగర్ క్లూస్ టీం సభ్యులు, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు రాజు, స్వర్ణజ్యోతి అక్కడ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ… ఈ ఘటనకు గల అసలు కారణాలను వెలికితీయడానికి పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నామని, సాంకేతిక నిపుణుల సహకారంతో అక్కడి నుండి నమూనాలు సేకరించామని వీటిపై ప్రయోగశాలలో అవసరమైన పరీక్షలు నిర్వహించి, సమగ్ర నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నివేదిక ఆధారంగా ఎవరైనా బాధ్యులని తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ ఏసీపీ మాధవి , పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ లతో పాటు ఎస్సైలు శేఖర్ రెడ్డి, ఆవుల తిరుపతి , నీటి పారుదల శాఖ అధికారులు , ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తితో పని చేయాలి

**బి రామినేని పని రాజారావు. ఎన్ ఎఫ్ టి ఈ జిల్లా అధ్యక్షులు**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 24 (జనంసాక్షి):**
బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ కోసం పోరాటస్ఫూర్తితో పని చేయాలని ఎన్ ఎఫ్ టి ఈ జిల్లా అధ్యక్షుడు రామినేని పని రాజారావు అన్నారు. సోమవారం ఎన్ ఎఫ్ టి ఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట కేక్ కట్ చేసి, యూనియన్ జండా ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామినేని పని రాజారావు మాట్లాడుతూ హక్కుల పరిరక్షణ కోసం పోరాటస్ఫూర్తితో పని చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

**రాజన్న సీరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (జనంసాక్షి).**
రాజన్న సీరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన సంగీతం శ్రీనివాస్ ను సోమవారం సిరిసిల్ల లోని వారి నివాసంలో వేములవాడ కాంగ్రెస్ నాయకులు సన్మానము చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాల నుండి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా నియమించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రం, రాష్ట్రంలో అధికారము ఉన్నా లేకున్నా పార్టీలో పనిచేసిన నాయకులకు తగిన గుర్తింపు కల్పించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య,నాగుల విష్ణు ప్రసాద్,అంబాటి చందు, ఎర్రం రాజు,ప్రదీప్ పాల్గొన్నారు.



# నవంబర్ 25 న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

## డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క

## వడ్డీ లేని రుణాల పథకం క్రింద మహిళా సంఘాలకు 304 కోట్లు విడుదల

జగిత్యాల బ్యూరో నవంబర్ 24 (జనంసాక్షి) నవంబర్ 25 న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాల పంపిణీ చేయాలని డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డి లేని రుణాలపై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని,మహిళలు చీరల యొక్క రంగు, నాణ్యతల పట్ల సంతోషం వెలిబుచ్చారు. తక్కువ సమయంలో ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేర్చి మరియు అర్హులైన మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న కలెక్టర్లకు డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు రెండు సార్లు పంపిణీ చేశామని అన్నారు. మూడో విడతగా3,57,098 మహిళా సంఘాలకు 304.17 కోట్లు నేడు విడుదల చేశామని, రేపు నవంబర్ 25న ప్రతి నవయోజక వర్గంలో పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా మంత్రికి, శాసనసభ్యులకు సమాచారం అందించి ఆహ్వానించాలని కలెక్టర్లను కోరారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను, గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని,స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, రాష్ట్ర వ్యాప్తంగా మరియు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు.వడ్డీ లేని రుణాల కార్యక్రమం పకడ్బందీగా అమలు అవుతుంది అనే సందేశం మహిళలకు వెళ్ళేలా రేపటి కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. వడ్డీలేని రుణాల కార్యక్రమంలో భాగంగా వడ్డీ డబ్బులు ప్రభుత్వం జమ చేసినట్లు మహిళా సంఘాల్లోని సభ్యులందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. అలాగే ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఫ్రీ మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు, ఇందిరమ్మ ఇండ్లపై కూడా చర్చించారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన 57 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై 2.%వా% అర్బన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు గుర్తించి త్వరితగతిన పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి ఫిర్యాదులు శూన్యం..

**పెద్ద కొడప్గల్ నవంబర్ 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణికి ఎమ్మార్వో, ఎంపీడీవో, విద్యాశాఖ తప్ప మిగితా శాఖల అధికారులు హాజరు కాలేదు. ఎలాంటి దరఖాస్తులు రాలేదని తహసిల్దార్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంపై మండల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, సీఆర్పీ గోపాల్ సింగ్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన జిల్లా అధ్యక్షుడు

**నిజంసాగర్ నవంబర్ 24 ( జనంసాక్షి):** ఇటీవల కామరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి వరించిన ఏలే మల్లికార్జున్ సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను సాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనకు డిసిసి అధ్యక్ష పదవిని ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల గురించి చర్చించారు.



## మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బోయిని నరేష్..



**చిగురుమామిడి నవంబర్ 24 (జనంసాక్షి):** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బోయిని నరేష్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోయిని నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని చెప్పారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నరేష్ కోరారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం చిరెను అందిస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దని వారు కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో చీరల పంపిణీ జరుగుతుందని,అర్హులైన ప్రతి మహిళ ఇంటి వద్దకే వచ్చి బొట్టు పెట్టి చీరను అందిస్తారని మహిళలకు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు పెద్ద ఎత్తున రుణపడి ఉంటామని చెబుతున్నారని నరేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేకొండ గ్రామ శాఖ అధ్యక్షులు గదేపాక సునీల్, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి పిట్టల వెంకటరాజం,బూత్ అధ్యక్షులు రొంటాల లావణ్య,దొడ్ల రమణారెడ్డి,చంచల ప్రభాకర్,వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీలు పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**సదా శివనగర్ నవంబర్ 24( జనంసాక్షి)** "ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ సదాశివనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలకు చీరలను అందజేశారు.సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్, ఇందిరమ్మ హౌసింగ్, మరియు మహిళా శక్తి బృందాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయ సంఘాల కోసం పెట్రోల్ బంక్ స్థాపనకు అవసరమైన భూమిని ప్రభుత్వ అధికారులు ఇప్పటికే గుర్తించినట్టు ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని చెప్పారు. అదేవిధంగా, సదాశివనగర్ గ్రామంలో ఇందిరా క్రాంతి మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక భవన నిర్మాణాన్ని త్వరలో చేపడతామని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సదాశివనగర్ టౌన్‌లో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ప్రారంభించారు, స్థానిక ప్రజలకు శాశ్వత గృహ సదుపాయాలను అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## ఐకెపి కార్యాలయంలో చీరల పంపిణీ

### ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**పెద్ద కొడప్గల్ నవంబర్ 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సోమవారం డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘం సభ్యులకు అధికారులు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘం సభ్యులు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీఎం సాయిలు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోహన్, నాగిరెడ్డి, బస్వరాజ్ దేశాయ్, సంజీవ్, యువ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజ్, ఫెర్దోస్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-3 ప్రాజెక్టులో పర్యటించిన జీఎం (ఓసీపీస్)



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 24 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో సోమవారం కార్పోరేట్ జీఎం (ఓసీపీస్) డీవీ సూర్యనారాయణరాజు పర్యటించారు. ఓసీపీ-3 ప్రాజెక్టులో పర్యటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆర్జీ-2 జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ... సూర్యనారాయణరాజు సంస్థలో దీర్ఘకాలిక సేవలనందించారని గుర్తు చేశారు. ఓసీపీ ప్రాజెక్టుల అభివృద్దిలో, సాంకేతిక విజ్ఞానం, వాటిలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ నెల చివరన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జీఎం, అధికారులు ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ ఏరియా సేఫ్టి జీఎం మధుసూధన్, ఎస్ఓటుజీఎం ఎం. రాముడు, ఏజీఎం (ప) పి. అరవిందరావు, ఓసీపీ-3 పీఓ ఉదయ హరిజన్, పీఈ రాజాజీ, డీజీఎం (ఈఅండ్ఎం) వెంకటరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
- 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీ
- ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి,నవంబర్ 24(జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు.గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు.పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రేట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగు తున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయ వంతంగా జరుగుతున్నాయని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం



చర్యలు తీసుకుంటుందని అన్నారు.రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్, ఎంపిడిఓ,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 25 న మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాల పంపిణీ

- ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డి లేని రుణాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు





పెద్దపల్లి,నవంబర్ 24(జనంసాక్షి) :
నవంబర్ 25 న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాల పంపిణీ చేయాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డి లేని రుణాల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేరే విధంగా సమన్వయంతో పనిచేసిన కలెక్టర్లు, ఇతర సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు.ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా మరో విడత వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నవంబర్ 25న చేపట్టాలని, శాసనసభ్యులకు కలెక్టర్లు వెంటనే సమాచారం అందించాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ 3వ విడత క్రింద మహిళా సంఘాలకు 304 కోట్ల పైగా నిధులు వడ్డీ లేని రుణాల కింద విడుదల చేయడం జరుగుతుందని, వీటిని జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలని అన్నారు.వడ్డీ లేని కార్యక్రమం పకడ్బందీగా అమలు అవుతుంది అనే సందేశం మహిళలకు వెళ్ళేలా రేపటి కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.వడ్డీలేని రుణాల కార్యక్రమంలో భాగంగా వడ్డీ డబ్బులు ప్రభుత్వం జమ చేసినట్లు మహిళా సంఘాల్లోని సభ్యులందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లో ఒక్కోచోట వడ్డీ సోమ్ము పంపిణీ పాల్గొనేలా చూడాలని అన్నారు.ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 9,10వ తరగతి విద్యార్థులకు అందించడం జరుగుతుందని, దీనికి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో నిర్మించి పంపిణీ చేయకుండా పెండింగ్ ఉన్న 57 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై అర్బన్ నుంచి నిధులు 3వ విడత రాబట్టుకోవాల్సి ఉందని అన్నారు.కేంద్రం నుంచి నిధులు రావాలంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. లబ్దిదారుల ఎంపిక ఆలస్యం జరిగితే కేంద్ర నిధులు కోల్పోయే ప్రమాధం ఉన్నందున కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటి స్థలం లేని నిరు పేదల నుంచి అర్హులను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి ఇందిరమ్మ ఇళ్లపై ప్రజావాణిలో ఫిర్యాదు

**పెద్దపల్లి,నవంబర్ 24(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా,కాల్వ శ్రీరాంపూర్ మండలం,ఇప్పలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం సమర్పించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అక్రమాలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో, ప్రజావాణిని ఆశ్రయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా జరిగింది,ఏ ఆధారాలను అనుసరించి,ఏ తీర్మానం ప్రకారం ఎంపిక చేశారో తెలియజేయాలంటూ ఉమ్మల్ల రాజేందర్ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి,అసలైన అర్హులకు న్యాయం చేసే విధంగా గ్రామంలో రీ-సర్వే చేయించి,ఇళ్లు కేటాయించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షాన రాజేందర్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన పై న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

**సుల్తానాబాద్,నవంబర్ 24(జనంసాక్షి) :**
24,న పెద్దపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాద ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నుకలిసి, పెద్దపల్లి జిల్లా కోర్టు సముదాయమును పెద్దపల్లి లోనే ఏర్పాటు చేయాలంటూ విన్నవించగా. అయితే, ఆ విజ్ఞప్తిని ఎమ్మెల్యే సమ్మతించకపోగా, న్యాయవాదుల పట్ల దురుసుగా, అవమానకరంగా ప్రవర్తిస్తూ, బయటకు వెళ్లిపోవాలని దురుసుగా ఆదేశించిన ఘటన జరిగింది.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, పెద్దపెల్లి జిల్లా బార్ అసోసియేషన్ పిలుపుమేరకు 24. న సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సుల్తానాబాద్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, కార్యదర్శి భూమయ్య, మాడూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, రుద్రారపు నరసయ్య, మల్యాల కరుణాకర్, గుడ్ల వెంకటేష్, ఆవుల శివకృష్ణ, రవి కిరణ్, పృధ్వి కృష్ణ, యుగేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, స్నేహ, ఇతర న్యాయవాదులు,తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్



సదా శివనగర్ నవంబర్ 24 (జనంసాక్షి) మండలం మోడెగాం గ్రామంలోని లబ్దిదారులు మొహమ్మద్ తస్లీమ్ w/o బాబా , మొహమ్మద్ ముంతాజ్ w/o కరీమ్ మరియు లోక రజిని w/o రమేష్ కుటుంబాలకు మంజూరైన ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో, రేకుల ఇల్లు, జీవనం సాగిస్తున్న తమ కుటుంబానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషి వల్ల ఇంద్రమ్మ ఇల్లు మంజూరైందని, ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరట నిచ్చిందని తెలిపారు. తమకు ఇల్లు మంజూరు చేసినందుకు జీవితాంతం ఎమ్మెల్యే మదన్ మోహన్, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, " ఇల్లులేని ప్రతి అర్హ లబ్దిదారుడికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయడం నా కల. మన నియోజకవర్గానికి మొత్తం 3500 ఇళ్లు మంజూరయ్యాయి. వేగంగా పనులు పూర్తి చేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ అధికారుల కృషిని ఆయన అభినందించారు.

# బాల్కొండ నియోజకవర్గం గాప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్న ప్రశాంత్ రెడ్డి

○రాష్ట్ర ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదు ○టిపిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్



కమ్మర్పల్లి నవంబర్ 24 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా దేశ మాజీ ప్రధాని స్వర్గయ ఇందిరాగాంధీ జయంతి నవంబర్18న పురస్కరించుకొని ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మంచి కార్యక్రమం చేపడితే అది తట్టుకోలేక బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజల్ని ముఖ్యంగా మహిళల్ని తప్పుదారు పట్టించే విధంగా మాట్లాడుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ విమర్శించారు.అలాగేమీ పదేళ్ల టీఆర్ఎస్ పాలనలోమీరు పంపిణీ చేసిన చీరలు నాణ్యత లేక ఆచీరలను పందుల కోతుల భారి నుండి పంటలను కాపాడుకోవడానికి పనికి వచ్చాయే,తప్ప ఏ ఒక్క మహిళకు పనికి రాలేదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు పంచుతున్నారని ప్రశాంత్ రెడ్డి అనడం సిగ్గుచేటు అని అన్నారు.మీ పదేళ్ల పాలనలో ప్రతి ఉపఎన్నికలు జరిగిన సందర్భంలో కులాల పేరట బర్రెలు,గొర్రెల పథకాలు దళిత బంధు అంటూ ఎన్నికల పథకాలు పెట్టి ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక సదుద్దేశంతో మహిళామణులకు నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తే చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు.బతుకమ్మ చీరల పేరిట అవినీతికి పాల్పడ్డది మీ కెసిఆర్ ప్రభుత్వంలో కాదా అని ప్రశ్నించారు.ప్రజా పాలనలో ఇందిరమ్మ చీరలను తీసుకున్న ప్రతి మహిళా సోదరీమణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి గురించి ప్రశాంత్ రెడ్డి మాట్లాడం విడ్డూరంగా ఉందని మీరు మంత్రిగా ఉన్నప్పుడు మీ 10 ఏళ్ల టీఆర్ఎస్ పాలనలో ఎవరు ఎంత అవినీతికి పాల్పడ్డారో మీ నాయకుడు కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత బట్టబయలు చేసిందని ఇక అవినీతి పరులు ఎవరో బాల్కొండ ప్రజలకు తెలిసి పోయిందనీ గడిచిన 20 నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా అవినీతి రహిత పాలన గా రాష్ట్రంలో సాగు తున్నదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టు..




గంభీరావుపేట నవంబర్ 24 (జనం సాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం రోజు కమీషనరేట్ హైదరాబాద్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా ముందస్తు అరెస్టు చేశారు, మధ్యాహ్నం భోజనం కార్మికులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారము ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజక వర్గంలో అక్షయపాత్రకు ఇవ్వడాన్ని ప్రభుత్వము విరమించుకోవాలి.మధ్యాహ్న భోజన పథకం పెండింగ్లో ఉన్న కోడి గుడ్డు, 9, 10వ తరగతుల, 2000/-, వేతనం, అల్పాహారం బిల్లులువెంటనే విడుదల చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన ప్రకారం 10,000 రూపాయలు వేతనాన్ని అమలు చేయాలి. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు 25 రూలు ఇవ్వాలి, లేదా నిత్యాసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.కార్మికులకు 10 నెలల వేతనం ఇస్తున్నారు. 12 నెలలకు ఇవ్వాలి. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి.మధ్యాహ్న భోజన పథకానికి గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు చెల్లించాలి మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., సామాజిక ప్రమాద బీమా సౌకర్యము కల్పించాలి. ఈ కార్యక్రమంలో రేఖ, మహేశ్వరి, రాజమణి, లక్ష్మి, సునీత, కీర్తన, లావణ్య, నరసవ్వ, లలిత తదితరులు పాల్గొన్నారు

## రెండో రోజు అయ్యప్ప ఆలయంలో కుంకుమపూజలు

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 24 (జనంసాక్షి) : పట్టణములోని శ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా రెండో రోజు సోమవారం ఉదయం పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం గురుస్వామి అద్దెంకి సారంగాచారీ, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్‌పాండే వేదపండితుల అమ్మవారికి, నాగరాజుస్వామి ఫల, పంచామృతాభిషేకములు నిర్వహించారు. ఆనంతరం మహిళలు కుంకుమ పూజలు, గణపతి హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్వాములు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం కండెసురేష్-సుకన్య దంపతులు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పలువురుని పరామర్శించిన వికాస్ రావు



కథలాపూర్ నవంబర్ 24 (జనంసాక్షి) కథలాపూర్ మండలం లోని కథలాపూర్, ఇప్పపల్లి, పోతారం గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు సోమవారం రోజున పరామర్శించారు. వారిని కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు,కంటే సత్యనారాయణ, గాందారి శ్రీనివాస్,కాసోజి ప్రతాప్,బద్రి సత్యం,కల్లెడ ప్రసాద్, మహేష్, యాగండ్ల మధు,జలందర్, పాలెపు నరేష్, సునీల్, అంజయ్య,రాజు, శివ, ప్రణీత్, రాజేష్,నవీన్,శ్రీను,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక

# విధానాలు నశించాలి

## కార్మిక చట్టాలు యదావిధిగా కొనసాగించాలి ఏఐటీయూసీ డిమాండ్



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 24 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, స్వాతంత్రం రాకముందు నుండి పోరాడి తెచ్చుకున్న 29కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చడానికి నిరసనగా సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియా పరిధిలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యాజమాన్యానికి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్లలో ప్రస్తుతం అమలులో ఉన్న పరిశ్రమల విధానాల చట్టం, ఫ్యాక్టరీ చట్టం, వేతన చట్టం, గ్రాట్యుటీ చట్టం, మైన్స్ చట్టం వంటి చట్టాల ద్వారా కార్మికులకు ఉన్న పలు ప్రధాన హక్కులు కొత్త కోడ్ల వల్ల బలహీనపడనున్నాయని తెలిపారు. దీనివల్ల సింగరేణి ఉద్యోగుల సంక్షేమంపై నేరుగా ప్రభావం పడుతుందన్నారు. దీనివలన మైన్స్ యాక్ట్‌లో ఉన్న రక్షణలుకూడా నిర్వీర్యం అవుతాయి. అందువలన నూతన కార్మిక కోడ్లు రద్దు చేసి సింగరేణి ఉద్యోగులు మాత్రమే కాక దేశంలో ఉన్న అన్ని వర్గాల ఉద్యోగులకు వారి ప్రయోజనాలను రక్షించేందుకు గత 29 కార్మిక చట్టాల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో కార్మిక వర్గ ప్రయోజనాలు సంరక్షణ కోసం కార్మిక సంఘ ప్రతిఘటనలను యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఎదుర్కోక తప్ప ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎల్ ప్రకాష్, కందుకూరి రాజరత్నం బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శులు శ్యాం సన్ మరియు గంధం సాంబశివరావు గార్లు మరియు పిట్ కార్యదర్శులు మోటపలుకుల మహేందర్, సెగ్గం శంకర్, బొంత రాజు, రాజాసాగర్, కుమారస్వామి పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి,నవంబర్ 24(జనంసాక్షి) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి





**బోధన్, నవంబర్ 24 (జనంసాక్షి) :** విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ ప్రదర్శనను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి సైన్స్ ఫేర్ లో విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. సుస్థిర అభివృద్ధి, లాభదాయక మైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహారం తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్ లను విరివిరిగా నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉంటూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ దిశగా విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి సేవలు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పుతోందని అన్నారు. కాగా, గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యేలా కృషి చేయాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. అయితే ప్రైవేట్ పాఠశాలల నుండి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణతో పాటు, ఈ ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులకు కూడా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కు ఎంపికైన 119 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రూపంలో రూ. పది వేలు చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు, ఇంటర్నెట్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. భగవద్గీత గ్రంథాన్ని మూడు నెలల వ్యవధిలో ఉర్దూలో అనువదించిన బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి ఫాతిమాను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఈఓ అశోక్, సైన్స్ ఫేర్ అధికారి గంగా కిషన్, బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, సాలూర మండల విద్యాశాఖ అధికారిని మంజూష, డిసిసిబి డెలిగేట్ గంగాశంకర్, బిల్ల రామ్మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష..




గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు నేతృత్వంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 9 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 8 మందికి రూ.16వేలు జరిమానా విధించారు.ఒక వ్యక్తి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలుశిక్ష విధించారు.జైలుశిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించామని ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాల కార్యక్రమానికి హాజరైన ప్రణవ్

○అడుగడుగునా [illegible] గ్రామస్థుల [illegible] ప్రణవ్ రాకతో గంద్రపల్లిలో [illegible] పండుగ వాతావరణం..





**జమ్మికుంట, నవంబర్ 24 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, లబ్ధిదారులు స్వయాన గృహ ప్రవేశాలకు కుటుంబసభ్యుడిగా పిలవడం చూస్తుంటే ఇళ్ళు వారి జీవితంలో ఎంత ముఖ్యమే అర్థంఅవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి ప్రణవ్ హాజరయ్యారు.భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పూలమాలలతో, కోలాటాలతో స్వాగతం పలికారు.ప్రణవ్ రాకతో గంద్రపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.మొదటి విడతలో 3500 ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు చేస్తే,మరో విడతలో మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు రాగా, మరల పది సంవత్సరాల తరువాత కాంగ్రెస్సే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం మా చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఇంటి గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారులు ప్రణవ్ ను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. బ్రతకడానికి ఇక్కడికి వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, జీవితంలో సొంతింటి కల నెరవేరుతుందో లేదో అనుకున్నామని, కానీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వలన సంతోషంగా సొంతింటి కళను నిజం చేసుకున్నామని వారన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాల్లు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ యువజన విభాగం, మైనారిటీ,ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనాధ బాలునికి ఆర్థిక సహాయం



**చొప్పదండి, నవంబర్ 24( జనంసాక్షి):** మండలంలోని రాగంపేట గ్రామంలో తల్లిదండ్రులు మరణించి అనాథగా మారిన సాద్విన్ కుమార్ గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలుమాజు రాధా మనోహర్ 12 వేల ఆర్థిక సహాయం అందజేశారు.గత నెల రోజుల క్రితం సోషల్ మీడియాలో వచ్చినటువంటి పోస్ట్ ను చూసి హృదయం చలించి అనాథగా మారిన సాద్విన్ కుమార్ కు ఆర్యవైశ్య సొసైటీ రాగంపేట వాస్తవ్యులు నలుమాచు రాధా మనోహర్ గారు 12000- వేల రూపాయలను సాద్విన్ కుమార్ కు అందించారు. ఈ సందర్భంగా నలమాచు మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సాద్విన్ కుమార్ అనాథగా మారిన స్వాద్విన్ కుమార్ నాడు తల్లి మరణం, నేడు తండ్రి మరణించడం బాధాకరమని అన్నారు. నా వంతు సహాయంగా మునుముందు ఆయన ఉన్నత చదువులకు నా వంతు సాయం చేస్తానని అన్నారు. ఇంక ఎవరైనా దాతలు కానీ, ప్రభుత్వం కానీ , స్వచ్ఛంద సేవ సంస్థలు కానీ ఆదుకోవాలి అని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ , తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం , తాజా మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి , ఉద్యమ కవి గాయకులు మావురాల ఎల్లమ్మ ఫేంమ్ టీ.పీ.సీ.సీ సంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, ఉపాధ్యాయులు సాయన్న,కనుకయ్య , శశికళ, విజయలక్ష్మి,అంగన్వాడి టీచర్ సరోజన, కళ్లెం లచ్చిరెడ్డి, ఎలిగేటి మల్లేశం, దీకొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు చీరెల పంపిణీతో మహిళల ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రయత్నం

**ముస్తాబాద్ నవంబర్ 24 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయిన బతుకమ్మ పండుగకు చీరలు అందించినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు సర్పంచ్ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ పేరుతో చీరల పంపిణీ చేసి మహిళల్ని మోసం చేసి ఓట్లు వేయించుకోవానే ప్రయత్నం చేస్తున్నది.గత కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగ అంటే ఆడపడుచుల పండుగ కాబట్టి వారికి చీరను అందించి గౌరవించుకోవలని ఒక మంచి సంకల్పంతో ఆరోజు కేసీఆర్ పథకం పెడితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకాన్ని అటుకెక్కించి ఒక్క బతుకమ్మ పండుగకు కూడా చీరెను ఇవ్వకుండా నేడు ఎన్నికలకు ముందు ఓట్ల కోసం చీరలను అందించి మహిళల ఓట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నది. ఆనాడు ఎన్నికలకు ముందు ప్రతి నెల ఉద్యోగికి జీతం వచ్చినట్లు ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తా అని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆ పథకం నేటికి నోచుకోలేదు.కళ్యాణమస్తు పథకం కింద ప్రతి ఆడబిడ్డకు వివాహానికి లక్ష రూపాయలతో పాటు




తులం బంగారం ఇస్తానని మాట తప్పారు. ఇంటింటికి 500 కే గ్యాస్ సిలిండర్ అని చెప్పి మోసం చేశారు.అలాగే 2000 ఆసరా పెన్షన్ 4000 పెంచుతామని మరిచిపోయారు.పుట్టిన ప్రతి ఆడ శిశువుకు ఆర్థిక సాయం పేరుతో బంగారు తల్లి పథకం పెడతామని మోసం చేయడమే కాదు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన బిడ్డకు కేసీఆర్ అందించిన కేసీఆర్ కిట్టును కూడా బందు చేయించారు. కాలేజీకి వెళ్లే యువతులకు స్కూటీలు అందిస్తానని యువ మహిళా సోదరీమణులను మోసం చేశారు.
ఈ రకంగా మహిళల్ని మోసం చేసి నేడు స్థానిక సంస్థల ఎన్నికల రాగానే చీరలు పంచి మహిళా ఓట్లు వేయించుకుంటామని భ్రమపడటం కాంగ్రెస్ ప్రభుత్వ మూర?త్వమని, రేపు ఎన్నికలలో తెలంగాణ మహిళామణులంతా కూడా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, మీరు మహిళలకు ఇస్తామన్న పథకాలను ఇవ్వకుండా మోసం చేసి భాకిపడ్డ డబ్బుల విషయంలో ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదీయడానికి మహిళా తల్లులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి.జహంగీర్, వంగూరి దిలీప్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రైమరి పాఠశాలకు మినరల్ వాటర్ మిషన్ అందజేత

**మల్లాపూర్ నవంబర్ 24 (జనంసాక్షి)**

మండలం లోని వాల్గొండ గ్రామంలో స్థానిక ప్రైమరి పాఠశాలలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు త్రాగడానికి ఉప్పు నీరు ఉండడంతో ఆ ఉప్పు నీటిని తాగి చిన్నారులు తరుచు జలుగు, దగ్గు లాంటి రోగలు వ్యాపించడంతో అట్టి విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామంలో ఉన్న బీజేవైఎం మల్లాపూర్ మండల అధ్యక్షులు శ్ పందిరి నాగరాజు వెంటనే స్పందించి వారి సొంత డబ్బులతో మినరల్ వాటర్ మిషన్ ను అమర్చి పిల్లందరికి స్వచ్ఛమైన మంచి నీటిని అందించారు తదుపరి ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థిని విద్యార్థులే కాబోయే తరానికి ఆశ కిరణం అని అలాగే ఉరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు పూజిత మరియు బీజేపీ గ్రామ అధ్యక్షులు క్యాతం రాజేందర్ రెడ్డి, గ్రామ వీడీసీ పెద్ద మనుసులు గంగాధర ప్రభాకర్, కొండ నర్సయ్య, లంబాడిపెల్లి రాజేందర్, పాట్కూరి సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**కథలాపూర్, నవంబర్ 24 (జనంసాక్షి)**

కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ చేతుల మీదుగా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపజేశాల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజల కోసం ఈ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ పుంద్రా నారాయణరెడ్డి , వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తోట్ల అంజయ్య ఎండి అజీమ్ వాకిటి రాజారెడ్డి,ఎం ఆర్ ఓ, ఎంపీడీఓ ,వివిధ గ్రామాల వి వో, ఓబీ లు , ఎస్ హెచ్ జి సభ్యులు పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రగ్గుల పంపిణీ

**బోధన్, నవంబర్ 24 ( జనంసాక్షి ) :**

బోధన్ డివిజన్ పరిధిలోని కోటగిరి మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 77 మంది విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వమే చేస్తుంది అనకుండా మనం కూడా సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగము పంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మండల చైర్మన్ వెంకటేశం, ఏఈ కోటగిరి బుజ్జిబాబు, హాస్టల్ వార్డెన్ కల్పలత, స్థానిక విద్యుత్ సిబ్బంది వైద్య తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్దాపూర్ లో మహిళలకు చీరల పంపిణీ

**బోధన్, నవంబర్ 24 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ మేరకు టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సంజీవ్ రెడ్డిలతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు పల్లెన్న, గంగాధర్, జయ రాజు లు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**ఎడపల్లి, నవంబర్ 24 ( జనంసాక్షి ) :**

"మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐ.కే.పీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న తీరును తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి పారదర్శకంగా, సజావుగా జరగాలని అన్నారు. లబ్ధి దారుల ఇళ్లకు వెళ్లి తెలంగాణ సంప్రదాయాన్ని అనుసరిస్తూ గౌరవ ప్రదమైన రీతిలో ప్రభుత్వం తరపున మహిళలకు చీరను అందించాలని సూచించారు.ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా, అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను వేగంగా చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహ సీల్దార్ దత్తాద్రి, ఐకేపీ ఏపీఎం రాజేందర్, వీవోఎ సుదర్శన్, సిబ్బంది ఉన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ ప్రదర్శనలో పెంటాకలాన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**బోధన్, నవంబర్ 24 ( జనంసాక్షి ) :**



బోధన్ పట్టణంలో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో బోధన మండలం పెంటాకలాన్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు వైష్ణవి, అక్షిత గైడ్ ఎన్ అబ్బయ్య ఆధ్వర్యంలో మానవ శరీరంలో "రక్త వర్గాల గుర్తింపు"అనే అంశాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. భూమయ్య అప్పా, ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, యాకూబ్ అలీ, అన్సారీలు పాల్గొన్నారు.

## వారానికి రెండుసార్లు తిన్నా ప్రమాదమే

ముస్తాబాద్ నవంబర్ 24 (జనం సాక్షి)

బయటి ఫుడ్, ముఖ్యంగా ఫ్రైడ్ రైస్ ను వారంలో రెండు మూడు సార్లు తింటే అనేక సమస్యలు రావచ్చని నిపుణులు చెబుతున్నారు. మళ్లీ వేడి చేసిన అన్నం జీర్ణక్రియను దెబ్బతీసి అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మంటకు కారణమవుతుంది. పదేపదే వాడిన నూనె, అధిక ఆయిల్ గుండెకు హానికరం. సోయాసాస్, చిల్లీ సాస్లోని ఉప్పు రక్తపోటును పెంచుతుంది. కేలరీలు ఎక్కువగా ఉండటంతో బరువు పెరగడం, ఊబకాయం ప్రమాదం కూడా ఉంటుంది.



### విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**○ షీ టీమ్ మెంబర్ స్నేహలత ○ ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో షీ టీం పై అవగాహన సదస్సు ○ వేధింపులకు గురి చేస్తే 6303923700కు కాల్ చేయండి. షీ టీం మెంబెర్ స్నేహాలత**



సుల్తానాబాద్,నవంబర్ 24(జనంసాక్షి) : విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం మెంబెర్ స్నేహలత సూచించారు.రామగుండం సి.పిఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు తెలియజేయాలని,వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై పోరాటం

**○ టీ ఆర్ టి ఎఫ్,పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుర్రం శ్రీనివాస్ గౌడ్,కాటకోజ్వల సంతోష్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నిక**

సుల్తానాబాద్,నవంబర్ 24(జనంసాక్షి) : ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతాయని ఆశిస్తున్నామని అలా కాని పక్షంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ప్రాథమిక పాఠశాల గర్రెపల్లి, లో,ఆదివారం జరిగిన టీఆర్టీఎఫ్ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నిబంధనను సవరించడానికి అందుకుగాను ఎన్ సి టి ఈ నిబంధనలను సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, టెట్అంశంపై ఇప్పటికే టీ ఆర్ టిఎఫ్ సంఘ పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. టిఆర్టిఎఫ్ సంఘం జాతీయ స్థాయిలో కూడా ఐఫియా,ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని, డిసెంబర్ 11న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామనిపేర్కొన్నారుఈ లోపునే కేంద్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.1944 లో ఏపీటీఎఫ్గా ఉమ్మడి రాష్ట్రగా స్థాపించబడి, రాష్ట్ర అవతరణ అనంతరం టీఆర్ టీఎఫ్ గా గుర్తింపు పొందిన, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వ సంఘంగా ఉపాధ్యాయ, విద్యారంగసేవలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, సమస్యల పరిష్కారాలు, జీవోలు సాధించిన సంఘంగా 80 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా 80 వసంతాల అభ్యుదయోత్సవం పేరిట డిసెంబర్ 21 వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి విద్యాసదస్సును ఘనంగా నిర్వహించనున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.సిపిఎస్ ఒక దుర్మార్గమైన విధానమని దేశవ్యాప్తంగా దీన్ని రద్దుకు పోరాటాలే శరణ్యం అని పేర్కొన్నారు.ఈ.హెచ్.ఎస్. పథకం అమలులోకి తీసుకొచ్చి నగదురహిత వైద్యాన్ని అందించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న డి.ఏ. లను ఈ నెలాఖరుకల్లా ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను త్వరగా తెప్పించుకుని నూతన పీఆర్సీ అమలుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో నూతన విద్యా విధానం వచ్చే సంవత్సరం నుండి అమలు చేయడానికి సన్నద్ధమవుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పరిచి విధివిధానాలపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగితే సత్ఫలితాలను సాధించగలమని పేర్కొన్నారు.రాష్ట్రంలో జిల్లా పరిషత్ జిపిఎఫ్ ఖాతాలకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా వడ్డీ జమ కాలేదని, ఈ కారణంగా ఉపాధ్యాయుల జిపిఎఫ్ స్లిప్స్ అందుబాటులో లేవని, దీర్ఘకాలిక అవసర నిమిత్తం పార్ట్ ఫైనల్ తీసుకునే ఉపాధ్యాయులకు ఇది శరాఘాతంలా మారుతుందని పేర్కొన్నారు. టీఆర్ టీ ఎఫ్ జిల్లా శాఖ నూతన



కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.సమావేశ అనంతరం టీఆర్టీఎఫ్ పెద్దపల్లి జిల్లా శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కాటకోజ్వల సంతోష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఎన్నికల అధికారిగా శంఖశాల ప్రభాకర్ రావు ఎన్నిక ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన గుర్రం శ్రీనివాస్ గౌడ్, కాటకోజ్వల సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి, టీఆర్టీఎఫ్ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ శంషాల ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు లక్ష్మీనారాయణ , రాష్ట్ర కార్యదర్శులు మహేందర్ రెడ్డి, అశోక్ కుమార్ , సంఘ సీనియర్ నాయకులు విటల్ , రేగురి శ్రీనివాస్ , మహేష్ , వివిధ మండలాల బాధ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తా

**- బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు**

**వేములవాడ, నవంబర్ 24 (జనంసాక్షి):**
బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్గా పోటీ చేస్తున్న సందర్భంగా సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు న్యాయవాద సంఘం సభ్యులందరినీ ప్రత్యేకంగా కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం, బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని గురించి సభ్యులకు విన్నవించారు.రాష్ట్ర బార్ కౌన్సిల్కు తాను ఎన్నికైతే న్యాయవాదుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి, వృత్తి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ నేపథ్యంలో న్యాయవాదులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు ఇచ్చి మద్దతు తెలపాలని ఆయన సభ్యులను వినయపూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడి సిదానందం, జనరల్ సెక్రెటరీ జి. సత్యనారాయణ రెడ్డితో పాటు, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర లీగల్ కో-కన్వీనర్ రేగుల రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు దాసు, వేణు, కొడిమల్ పురుషోత్తం, తిరుమల గౌడ్, గుంటి శంకర్, పొత్తూరి అనిల్ కుమార్, కందుల క్రాంతికుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రశాంత్ బొజ్జ, మహేందర్, పిల్లి మధు, బొజ్జం నరేష్, పర్లపెల్లి అంజయ్య, కనపర్తి రాజశేఖర్, తోట శేఖర్, పొత్తూరి జనార్ధన్, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ, మొగిలి సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వీర్ల వెంకటేశ్వరరావు కార్యవర్గం ఎంపిక



రామడుగు(జనంసాక్షి):
ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ బాడీ కం ఎలక్షన్స్ నగరంలోని ఓ హోటల్లో నిర్వహించారు. ఏకీగ్రీవంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా వీర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బసరవేణి లక్ష్మణ్ , ట్రెజరర్ నెమలికొండ ప్రభాకర్,జాయింట్ సెక్రెటరీగా మూల వెంకటేష్, సిరికొండ శ్రీనివాస్ తిరుమలేష్ సుమతి , పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అబ్జర్వేల్ గాతెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ యూత్ ఎఫైర్స్ ఆఫీస్ నుంచి పవన్ కుమార్ అథ్లెటిక్ కోచ్‌ల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్గా మహేందర్ అడ్వకేట్ వ్యవహరించారు.

## బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో.. కౌన్సెలింగ్ తరగతులు ప్రారంభం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కౌన్సెలింగ్ తరగతులు ప్రారంభమయ్యాయని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా తెలిపారు.డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టార్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడవ సెమిస్టార్, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఐదవ సెమిస్టార్ తరగతులు (కౌన్సెలింగ్ తరగతులు) ప్రారంభమయ్యాయని సుబ్బారావు పేర్కొన్నారు.ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నామని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా ఒక ప్రకటనలో తెలిపారు.



# గనులు..డిపార్ట్‌మెంటుల్లో ఏఐటీయూసీ నిరసన..

గోదావరిఖని, జనంసాక్షి :
కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ శనివారం దేశవ్యాప్తంగా అమలులోకి తెస్తున్నట్టు ప్రకటన విడుదల చేయడం పట్ల గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాలు మారుస్తూ కార్మికులకు అందాల్సిన అలవెన్సులు, ప్లేడేలు తదితర సౌకర్యాలను కాలరాస్తు పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటలకు పైగా పని చెయ్యాలని కార్మికుల మీద లేబర్ కోడ్‌ల రూపంలో పని గంటల ఒత్తిడి తీసుకొస్తున్న బీజేపీ ప్రభుత్వ తీరుపట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం యూనియన్ పిలుపు మేరకు గనులు, డిపార్ట్మెంట్‌లలో పిట్ కమిటీల ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.దేశంలో దశాబ్దాల క్రితం అనేక పోరాటాలు చేసి సాధించిన హక్కులను కాలరాసేలా బీజేపీ ప్రభుత్వం




నాలుగు లేబర్ కోడ్‌లు అమలులోకి తెస్తున్నదని దీని వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోనున్నారని వారు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చి తెస్తున్నందు వల్ల దేశవ్యాప్తంగా సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోనున్నారని వారు తెలిపారు. సమ్మెహక్కు కోల్పోవడం,గ్రాట్యుటీ చట్టం, బోనస్ చట్టం, అలవెన్సులు వంటి అనేక హక్కులు కోల్పోతారని కాబట్టి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత చట్టాలనే కొనసాగించాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని జేఏసీగా ఐక్య వేదిక ఏర్పాటు చేసుకుని పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు మాదన మహేష్,రంగు శ్రీను, బోగె సతీష్‌బాబు,మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, వినయ్‌కుమార్, పొన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న, అజీం పాషా,గుర్రం ప్రభుదాస్,చంద తిరుపతి,భక్తి శ్రీనివాస్, నాయిని శంకర్, గొడిశెల నరేశ్, దొంత సాయన్న,బండి మల్లేష్, బి.సమ్మయ్య,దాసరి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహా మండపాన్ని ప్రారంభించిన జీఎం లలిత్..

గోదావరిఖని, జనంసాక్షి :



శ్రీదుర్గామాత దేవాలయం ఓల్డ్ 18 మెగావాట్ల పవర్‌హౌస్ వద్ద నూతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ మహా మండప ప్రారంభోత్సవాన్ని సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జీఎం మొదట ఆలయ ఆవరణ అమ్మవారి సన్నిధిలో వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి..అమ్మవారికి అర్చన అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రాజీవ్ రహదారి ప్రక్కన నూతనంగా నిర్మించిన భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ షెడ్డు ప్రారంభోత్సవాన్ని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జీఎంకు ఆలయ కమిటి సభ్యులు ఘనంగా పూలబొకేలు అందజేసి శాలువాలతో సన్మానం చేసారు.జీఎం మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఈ మండపం పవర్‌హౌస్‌కాలనీ, గంగానగర్‌కాలనీ వాసులకు ప్రత్యేక పండగలలో..చిన్న వేడుకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు శివనారాయణ, వరప్రసాద్, హరిసింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డీజీఎం (ఫారెస్ట్) కర్ణ,వీరారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు మల్లేష్, రమేష్, బాలసింగ్, సుధాకర్, నరసింహారెడ్డి, మహేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌పై సంజీవరెడ్డి ఫైర్..

గోదావరిఖని, జనంసాక్షి :




కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీవ్రంగా ఖండిస్తూ ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఫైర్ అయ్యారు .హైదరాబాద్ లోని వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు దేశంలోని కార్మికుల హక్కులను హరించేలా రూపొందించారన్నారు.కనీస వేతనాలు,సామాజిక భద్రత, యూనియన్ హక్కులు, సురక్షితమైన పని పరిస్థితులు ఇవన్నీ తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు.పని గంటలను పెంచే ప్రయత్నం, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టరైజ్ చేసే విధానాలు, కార్మికులకు ఉన్న న్యాయపరమైన రక్షణలను తగ్గించే చర్యలు ఇవన్నీ దేశ వ్యాప్తంగా అసంతృప్తి, ఆందోళనలకు దారితీస్తున్నాయన్నారు.కార్మిక వర్గాల హక్కులను కాపాడేందుకు, ఈ అన్యాయపూరిత లేబర్ కోడ్లను వెనక్కి తీసుకునే వరకు, అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా, సమన్వయంతో పోరాటాన్ని కొనసాగిస్తాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆర్‌డి చంద్రశేఖర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్‌యాదవ్,రాష్ట్ర సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఐఎన్‌టీయూసీ సింగరేణి నాయకులు త్యాగరాజన్, డెక్కన్ క్రానికల్ యూనియన్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వీఎస్టీ యూనియన్ నాయకులు పాల్ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గేయం స్ఫూర్తితో విద్యార్థులు జాతీయభావాలు పెంపొందించుకోవాలి..

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్‌గౌడ్..**



గోదావరిఖని, జనంసాక్షి :
వందేమాతర గీతం స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తితో పాటుగా జాతీయ భావాలు పెంపొందించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంత్‌గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం 150 పేరిట జిల్లా వ్యాప్తంగా వందేమాతరం కార్యక్రమం నిర్వహించారు.వందేమాతరం గేయం స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తి జ్వాలను రగిలించిన పవిత్ర గేయమని,ఈ గేయం స్ఫూర్తితోనే స్వతంత్ర సమరయోధులు బ్రిటిష్ దోపిడీకి ఎదురు నిలబడి, స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు నడిపారన్నారు. వందేమాతర గీతం నాడు దేశాన్ని సంఘటితం చేసిందని మనం కూడా జాతి కోసం ఏకమవ్వాలని అందుకోసమే ఈ ఉత్సవాలు చేపట్టామన్నారు. నేటితరం విద్యార్థులు, యువతరం తమలో దేశభక్తిని నింపుకొని రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచి,దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సౌభ్రాతృత్వం కోసం యువత కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. వందేమాతరం 150 జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్లు ఐత పవన్, జనగామ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, మిట్టపల్లి సతీష్, సీనియర్ నాయకులు మూకిరి రాజు, సులువ లక్ష్మీ నర్సయ్య, మాధం బోయిన రాకేష్, ఈదునూరి చిరంజీవి, సిరిశెట్టి మల్లేష్, మడికొండ శ్రీనివాస్, కొండపలకల నరేష్, లింగం నాయక్, ఆడేపు కార్తిక్, కందికట్ల రమేష్, శివ, ఐలవేని అనిల్‌కుమార్ వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది, వాణిజ్య, వ్యాపార సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ రాంరెడ్డి..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను డీసీపీ భూక్యా రాంరెడ్డి సందర్శించారు.పెద్దపల్లి జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్‌లో రికార్డులు పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తూ బాధితులకు పోలీసులుపై నమ్మకం..భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు.అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడం,స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి.స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్‌ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సెక్టార్ ఎస్‌ఐలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయవిక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమన్నారు.ఇందుకొసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు.డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, సీఐ ఇంద్రసేనరెడ్డి,ఎస్‌ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు..

గోదావరిఖని, జనంసాక్షి :
పెద్దపల్లి జిల్లా కోర్ట్ నిర్మాణ విషయంలో అక్కడి న్యాయ వాదులపై అసహనం వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంఎల్‌ఏ తీరును నిరసిస్తు పెద్దపల్లి న్యాయవాదులు ఇచ్చిన విధుల బహిష్కరణకు పిలుపు కు మద్దతుగా సోమవారం 'ఖని' న్యాయవాదులు విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాద సంఘం నాయకులు మాట్లాడుతూ న్యాయవాదుల డిమాండ్ల సాధనకు ఎమ్మెల్యే కృషిచేయాలని అన్నారు.విధుల బహిష్కరణతో గోదావరిఖనిలోని మూడు మున్సిఫ్, సీనియర్ సివిల్ , అదనపు జిల్లా జడ్జి కోర్ట్‌లలో విధులు స్తంభించిపోయాయి.ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు టీ.సతీష్, సంజయ్‌కుమార్,ముచ్చకుర్తి కుమార్, పంగ శంకర్, డి.గోపాల్‌రెడ్డి,రాగం శ్రీధర్, పులిపాక రాజ్‌కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఒక అడుగు గాంధీతో పాదయాత్రలో యాదవరాజు..

గోదావరిఖని, జనంసాక్షి :




అఖిల భారత సర్వ సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నుంచి కాశీ పుణ్యస్థలం వారణాసి రాజఘాట్ నుంచి నవంబర్ 26 భారత రాజ్యాంగ అవతరణదినోత్సవం వరకు జరుగుతున్న పాదయాత్రలో తెలంగాణ ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజుతో పాటుగా 7 మంది యువకులు కె.శ్రీనివాస్, పి.రఘు,సుధాకర్,కుమార్,రాము, రవి ఈ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలు..గాంధీ చెప్పిన విధివిధానాలు ప్రపంచానికి తలమానికమై ఎన్నో దేశాలు..సందేశాలను వారు చెప్పిన విధి విధానాలను అమలు చేస్తుంటే భారతదేశంలో మాత్రం వారి చిత్రపటానికి పూలమాలలు వేయడమే తప్ప చెప్పిన విధివిధానాలను ఎక్కడ కూడా అమలు చేయడం లేదన్నారు.బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలన కొనసాగిస్తామంటున్న ప్రభుత్వాలు అటు రాజ్యాంగాన్ని, గాంధీ సిద్ధాంతాలను పక్కనపెట్టి వారి సిద్ధాంతాలను ఆయా పార్టీలు అమలు చేయడం జరుగుతున్నదన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్రం ఇంకా పేదరిక నిర్మూలన కాలేదన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వివిధ వివిధ కళాశాలల, పాఠశాలల కరస్పాండెంట్స్‌కు, ప్రధానోపాధ్యాయులకు,ప్రిన్సిపల్స్‌కు వందనాలు..ధన్యవాదాలు తెలిపారు.